## 335 *I hear Thy welcome voice*

1. ఓ యేసు, రక్షకా
నీ పిల్పు విందును
కల్వరి పై నా పాపము
నివృత్తి చేసితి.

॥యేసు, వచ్చెదన్
నన్ను c జేర్చుము
నన్ నీ రక్తమందున
పవిత్ర పర్చుము ॥

2. నేనైతే పాపిని
నీవే నా ప్రాపపు
నా దోష మెల్ల కడిగి
పవిత్రపర్చుము

3. అశక్తుc డనౌ నన్
నీవే స్థాపించుము
విశ్వాస ధైర్య బలముల్
నాలో c బుట్టించుము

– లూయిన్ హార్ట్‌సా
అను : జేకబ్ చేంబర్లేన్

## 336 *Saviour sprinkle many nations*

1. యేసు, నీదు జాలివల్ల
లెక్క లేనివారలు
రక్షణంది సంతసిల్ల
నిమ్ము వారి డెందముల్
నీదు సిల్వ వింతవార్తc
జాటcజేసి రాష్ట్రముల్
చూడ నిమ్ము త్రాణకర్త!
నీ కృపా ప్రకాశముల్

2. ఏమియున్ గ్రహింపకున్న
మర్త్య డెంద మాశతో
నిన్ను c గూర్చి తృష్ణ గొన్న
యాత్మ యేడ్చు మెందుగా
కోయcబడ్డ గడ్డి మంచుc
గోరునట్లు పాపులు
నీవె రక్షకుండ వంచు
నిన్ సదా యాశింతురు.

3. ద్వీపవాసు లెత్తి కేలు
కోరుచుందు రిప్పుడు
నీదు సేవకాళి నంపి
యాత్మ క్రొంత్త జన్మమున్
ప్రేమదీప్తి జ్ఞానకాంతిc
గల్గం జేయు వాక్యము
నిచ్చి గొట్టె పిల్ల కీర్తిన్
వారి నోట నుంచుము

–ఆర్థర్ క్లీన్‌లాండ్ కోక్స్
అను : ఆగ్నెస్ బి. షాడె



# పాపక్షమాపణ

## 337 పాపక్షమ

(దావీదు కీర్తన 32)

రా – ఖరహరప్రియ (చాయ : ప్రభువా పంపుమా) తా–ఆది

తన యక్రమములకు – క్షమా – పణ నొందినవాcడు = తన పాప ములకు ప్రాయశ్చిత్తము – బును బొందినవాcడును ధణ్యుండౌ ॥తన॥

1. దేవుని చేత ని – ర్దోషిగc – దీర్చc బడిన వాcడు = భావంబున లేశం బయినను గ – పటము లేనవాcడును ధన్యుండౌ ॥తన॥

2. మునునేని మౌని – నై దిన – దినమున నేనొనం = చిన నా యార్త ధ్వనిచే క్షీణిం – చెను నా యెముకలు సకలం బకటా ॥తన॥

3. రేయి పగలు నా మీcc – దను నీ చేయి భారమయ్యెc = గాయము నందలి సారము వేసవి – కాలంబున నెండిన విధ మాయెను ॥తన॥

4. కప్పుకొనకయే నీ – యెదుటc గలుష మెప్పుకొంటి = నొప్పుకొందు ననుకొంటి నక్రమ – మోర్పుతోడc బాపము మన్నించితి ॥తన॥

5. కావున నీ సంద – ర్శనపుc గాలమందు భక్తుల్ = భావము రంజిల నినుc బ్రార్థింత్రు ప్ర – వాహంబులు వారలపైc బొరలవు ॥తన॥

6. దాగు చోటు నీవే శ్రమలను – దప్పించెద వీవే = వేగ విమోచన గానంబులతో – విడువక నీవే యావరించెదవు ॥తన॥

7. నీ కుపదేశింతు – మార్గము – నీకును బోధింతు = నీ కాలోచన నేc జెప్పె దను – నీ మీcదను దృష్టించి సతంబు,ను ॥దన॥

8. జ్ఞానము లేనట్టి – గుఱ్ఱమ – ట్లైనను ఖరమువలె = నైనను మీరుండకుc డని కళ్లెము –తో నెంతో బిగియింపcబడవలెc ॥దన॥

9. కలుగు ననేకములౌ – వేద – నలు కదు భక్తి విహీ = నులకు నమిత కృప దేవుని విశ్వా – సులcc జుట్టుకొని యుండు నిజంబుగ ॥దన॥